# ప్రణయ కలహం

కుసుమ

సాయంత్రము ఆరు కావస్తోంది బీచ్ కోలాహలంగా ఉంది ఎక్కడ చూసినా జంటలే అక్కడక్కడ పిల్లలు పిచ్చిక గూళ్ళు కట్టి ఆడుకుంటున్నారు పల్లీల కుర్రవాళ్ల కేకలతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోతోంది చల్లటిగాలి వీస్తోంది వాతావరణం ఆహ్లాదంగా ఉంది కొంచెం దూరంలో ప్రశాంతంగా ఉన్నచోట కూర్చున్నాము

శైలూ నేను చిన్నప్పటినుండి ప్రాణ స్నేహితులం శైలూ వాళ్ల నాన్నగారు పెద్ద లాయరు మా డాడీ బిజినెస్ మేగ్నెట్ మావి ప్రక్క ప్రక్క యిళ్లే వాళ్ల మమ్మీ మా మమ్మీ మంచి దోస్తులు ఈ యింట్లో ఏం పిండివంట చేసినా ఆ యింట్లో ఉంటుంది అలాగే శైలూ వారింట్లో ఏం చేసినా మా యింట్లో చేసినట్లే శైలూ పుట్టినప్పుడే నా బార్య అని పేరు పెట్టేసారు ఆ బావమే మా యిద్దరి మనసుల్లో నాటుకుపోయింది పెద్దవారికి కూడ అబ్యంతరం లేని కారణంగా మా స్నేహానికి సరదాలకు అడ్డు చెప్పలేదు మా యిద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారి పుష్పిస్తోంది

శైలూ బి ఎస్ సి ఫైనలియర్ చేస్తోంది శైలూ వాళ్ల కాలేజీలోనే నేను లెక్చరర్ గా చేస్తున్నాను శైలూ ఎగ్జామ్స్ అవగానే మా పెళ్లి చేయాలని పెద్దవాళ్ళు నిర్ణయించారు తను చిన్నప్పటినుంచీ పెంకెఘటం గిల్లి కజ్జాలు పెడుతుంటుంది

కాలేజినుండి యింటికి బయలుదేరుతుండగా శైలూ వచ్చి బాలూ నీతో మాట్లాడాలి – బీచ్‌కు పద అంది మేం వచ్చి అరగంటవుతోంది తలవంచుకుని యిసుకలో పిచ్చిగీతలు గీస్తుందే తప్ప యింతవరకు నోరు విప్పలేదు యిహ మౌనం భరించలేకపోయాను

ఏమిటీ బీచ్‌కి రమ్మని తీసుకువచ్చి కబుర్లు చెప్పవేం ? అన్నాను

హు యింకా నీతో కబుర్లు కూడానా? విసురుగా వచ్చింది సమాధానం

ఓహో దేవిగారు అలుక వహించినట్లున్నారు ఈ దాసుడు చేసిన తప్పేమిటో సెలవిస్తే !

నాటక పక్కీలో తమాషాగా అన్నాను

చేసేవన్నీ చేసేసి ఏమీ ఎరుగనట్లు నంగనాచి కబుర్లు కోపంగా అంది

నాకేమీ అర్ధంకావటంలేదు యిది తప్పకుండ ఏదో గిల్లికజ్జమై ఉంటుంది

ప్లీజ్ శైలూ నేనేం చేసాను?

ఏం చేశావో నీ అంతరాత్మ నడుగు!

ఆలోచిస్తూ తల విదిలించాను శైలూ కేమన్నా సినిమాకు వెడతానని ప్రామిస్‌చేసి ఎగ్గొట్టానా! లేదే! ఎంత ఆలోచించినా నేను చేసిన తప్పేమిటో ఊహించలేకపోతున్నాను

ఊహు నా మొద్దు బుఱ్ఱకి ఏం తట్టటంలేదు! నువ్వే చెప్పు! అన్నాను అమాయకంగా చేసేవన్నీ చేసేసి యిప్పుడు ఏమీ తెలియనట్లుగా అమాయకత నటిస్తావా? చీ చీ

నీ మగబుద్ధి పోనిచ్చుకున్నావుగాదు! ఆవేశంతో తన ముక్కు పుటాలదురుతున్నాయి నాలోనూ కోపం కస్సుమంది అసలు విషయం చెప్పకుండ నేనేదో ఘోరం చేసినట్లు మాట్లాడుతుందేమిటి? అయినా కోపాన్ని బలవంతంగా దిగమింగి బలవంతంగా నవ్వుతెచ్చుకున్నాను

నా మగబుద్ధి అపుడే ఏం తెలుసుకున్నావు డియర్! మన పెళ్లయాక చూద్దువుగాని ఈ కోపమంతా మన పెళ్లికి తొందరగా ముహూర్తం పెట్టించటంలేదనా! నవ్వుతూ అంటూ ఆమె చేతిని నా చేతిలోకి తీసుకున్నాను

విసురుగా లాక్కుంది చేతిని

చీ యింకా నీతో నాకు పెళ్లా? అందుకే మగబుద్ధి అన్నాను నీతో సినిమాలకు షికార్లకు నేను పెళ్లి చేసుకోడాన్కి మరో అమ్మాయి కావల్సి వచ్చిందా? రోషం అబిమానం పోటీ పడుతున్నాయి ఆమెలో

నిర్విణ్ణున్నయ్యాను సమస్య అనుకున్నంత తేలికయినది కాదన్నమాట కోపాన్నదిమిపట్టి శైలూ నీకేమన్నా పిచ్చి పట్టిందా? నేను యింకో అమ్మాయిని పెళ్లి చేసుకోవడం ఏమిటి? నాకు పెళ్ళైనా కాపురమైనా నీతోనే అని తెలియదూ! అన్నాను బాదగా అనే నేనూ అనుకున్నాను బావా! యినాళ్ళూ! నువ్వనేది నిజమైతే పెళ్లి చూపుల కెలా వెళ్లావో!

వెటకారం ధ్వనించింది ఆమె గొంతులో,

మైగాడ్! ఏమిటీ అబాండము? నేను పెళ్లి చూపులకు వెళ్లడమా ఎలా వచ్చింది?

ఈ నింద? శైలూ శైలూ నన్ను ఎవరో చెప్పిన మాటలను బట్టి అపార్ధం చేసుకుంటోంది ఎలా నమ్మింది నా శైలూ ఎక్కడ జరిగింది? ఈ పొరబాటు యిందాకటినుంచీ సిల్లీగా తీసుకున్నాను నా శైలూ! నన్నింత మాటలనడం భరించలేకపోతున్నాను ఆమె కూడ చాలా బాద పడుతున్నట్లుంది మొహమంతా ఎర్రగా కందిపోయింది అసలే అందమయిన శైలూ ఈ కోపంలో ముద్దొస్తూంది కూడ!

నువ్వు నువ్వు అంటున్నదేమిటి శైలూ నేను పెళ్లి చూపులకు వెళ్లానా? ఎవరు చెప్పారు?! బాదగా అడిగాను

ఎవరో ఒకరు చెప్పడం కాదు కాలేజీ అంతా కోడై కూస్తోంది యింత జరిగాక నీతో నాకు మాటలనవసరం యిదంతా ఆంటీ అంకుల్ ఎలా ఒప్పుకున్నారో అడుగుతాను నీ ముఖం చూస్తుంటే వాళ్లకు కూడ తెలియకుండా వెళ్లావని తెలుస్తోంది రేపు పది గంటలకు మీ యింటికి వస్తాను వాళ్ల ఎదురుగానే తేల్చుకుంటాను! ఏం సమాధానం చెపుతావో చూస్తాను! యింకో అమ్మాయిని చేసుకోబోతున్నావని కాదు నా బాద! యిన్నాళ్ళూ నాకు ఆశలు కల్పించినందుకు నీ మాటలకు నేనెలా మోసపోయానా అని బాద పడుతున్నాను

నీకూ నీ ప్రేమకూ ఈ రోజుతో గుడ్‌బై! అంటూ చరాచరా వెళ్ళిపోయింది

నాపై ఎంత అబాండం వేసింది? ఎలా జరిగింది? నా శైలూ వుండగా నేను మరో అమ్మాయిని చూసుకోవడాన్కి వెళ్ళడ మేమిటి? మా యిద్దరి మనసులకి పెళ్ళి ఎప్పుడో జరిగి పోయింది పిచ్చి శైలూ! ఎలా నమింది కాలేజీలో కూడ చాలామందికి తెలుసు మేమిద్దరం బార్యాబర్తలమని ఆ కాలేజీలో అందరూ అనుకుంటున్నారు అందికదూ! అంటే అంటే ఆరోజు ఆరోజు బుదవారం జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది పెదవులపై చిరునవ్వు కదులాడింది ఓ గాడ్! దీనికన్నమాట శైలూ యింత రాద్ధాంతం చేసింది పిచ్చిపిల్ల ఎంత బాద పడింది తను బాద పడింది కాక నన్ను కూడా రారెత్తించింది నవ్వుకున్నాను దూరంగా కనుమరుగవుతున్న శైలూని పిలుద్దామా అనుకున్నాను పోనియ్, రేపెలాగూ వస్తుంది కదా అపుడే చెప్పవచ్చు అనుకుంటూ టైము చూసాను మైగాడ్! చాలా టయిమయిపోయింది కొద్దిగా చలి గాలి వీస్తోంది ఎక్కడా జన సంచారం లేదు శైలూ కోపానికి కారణం తెలిసి పోయింది మనస్సు దూది పింజిలా తేలికయింది చల్లగాలి అనుభవిస్తూ, యింటిదారి పట్టాను

* * *

డాడీ! మమ్మీ, నేను బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటున్నాము ఆంటీ అంటూ సుడి గాలిలా వచ్చింది శైలజ తెల్లటి బట్టల్లో అపుడే విరిసిన శ్వేత గులాబిలా ఉంది మెచ్చుకోలుగా చూసి, కన్నుగీటాను కోపంగా నే వైపు చూసి వెంటనే ముఖం

తిప్పి వేసుకుంది నాకు బాదనిపించింది ఈ కోపం యింకెంతసేపులే అని తమాయించుకున్నాను

రామ్మా! రా శైలూ! టిపిను తీసుకో! అంటూ ప్లేటు అందించింది

టిపిను కాపీ మర్యాదలు తరువాత! ముందు నే నడిగిన దానికి సమాదానం చెప్పండి ఆంటీ? శైలూ ముఖం చూస్తుంటే మరి కాస్త ఏడిపిద్దామనిపించింది

శైలూ! అనదల్చుకున్నవేమైనా ఉంటే నన్నను అంతేకానీ నీ కోపం యింకెవరిపైనైనా, చూపిస్తే సహించను! లేని కోపం తెచ్చిపెట్టుకుంటూ అన్నాను

నీతో నాకు మాటలేమిటి?

మమ్మీ తెల్లబోయింది మా మద్య ఏదో జరిగిందని ఊహించింది

ఏమిటర్రా! ఏమ్మొందివాళ మీ యిద్దరికీ! ఏమ్మా! శైలూ ఏమైనా పోట్లాడుకున్నారా? డాడీ అడిగారు

శైలూ మాట్లాడలేదు

నువ్వయినా చెప్పరా బాబూ' అంది మమ్మీ వాళ్ళకి అంతా అయోమయంగా ఉంది

పోట్లాడిందీ తనే! అబాండాలు వేసేదీ తనే! తననే అడుగు! అన్నాను క్రీగంట శైలు వైపు చూస్తూ

ఏమిటీ! చేసిన తప్పు ఒప్పుకోక అబాండాలు వేసానంటావా? ఆంటీ! ఈ ప్రబుద్ధుడు ఏం చేసాడో తెలుసా? పెళ్ళి చూపులకు వెళ్ళాడు! అంది నా వైపు మింగేసేలా చూసింది

శైలూ కోపం హడావుడి చూస్తుంటే నవ్వు వచ్చింది

శైలూ ఏమిటి నువ్వంటున్నది వాడేమిటి? పెళ్ళి చూపు లేమిటి? తెల్లబోయి అన్నారు డాడీ

నీతో ఎవరో హాస్యానికని ఉంటారమ్మా, నువ్వు ఈ యింటి కోడలివి వాడు నిన్ను వదలి యింకో అమ్మాయిని చూడటానికి వెళ్లటమేమిటి? పిచ్చి-పిల్లా! అంది మమ్మీ ప్రేమగా ఒకరిద్దరు చెపితే అలాగే అనుకునేదాన్ని ఆంటీ! కానీ కాలేజీ అంతా ఒకటే గోల నన్ను చూసి గుస గుసలు చాటున నవ్వుకుంటున్నారందరూ ఎంత అవమానం! ఈ మహానుబావుడు ఏ ఘనకార్యం చేయందే ఎలా జరుగుతుంది? అంది చిర చిరలాడుతూ

లేదమ్మా ఏదో పొరపాటు జరిగి ఉంటుంది బావ ముమ్మాటికీ నీవాడే! అంది మమ్మీ లాలనగా అలా గడ్డి పెట్టమ్మా తనకి! ఏదో గాలి కబురు విని మంచి-చెడు తెలుసుకోకుండ నామూడ్ పా ´ ేసేసింది అన్నాను బింకంగా

నిప్పులేందే పొగ రాజుతుందా? నకేమి తెలియ-కుండా గాలికబురు ఎలా వచ్చిందేం? అంది

యిహ చెప్పక తప్పదనిపించింది

శైలూ పెళ్లి చూపులకు ఏ రోజు వెళ్లానని అనుకుంటున్నావు? అడిగాను

ఆ ఏ రోజంటే ఆ బుదవారం బుద-వారమని కమల చెప్పింది అంది గుర్తు చేసు-కుంటున్నట్లు

బుదవారం నువ్వు నా దగ్గరకు వచ్చావు! ఏం జరిగిందో గుర్తు చేసుకో అన్నాను

గుర్తు చేసుకుంటూ కుర్చీలో వెనక్కు వాలింది మమ్మీ డాడీ తమాషాగా చూస్తున్నారు యిది వారికి అలవాటే మేం పోట్లాడుకోవటం తీర్చుకోసం వారి దగ్గరకు రావడం మామూలే ఆ రోజు బుద-వారం

* * *

ఆ రోజు మద్యాహ్నం రెండు ప్రాక్టికల్స్‌కి అటెండ్ కావాలి శైలూ వాళ్ల లెక్చరర్సు వారం రోజులు సెలవులో ఉన్న కారణంగా ఆ బాద్యత నాపై పడింది మా కాలేజి ఈ మద్యనే వెలిసిన ప్రయివేటు కాలేజి లెక్చరర్సు తక్కువ కొత్తవారు యింకా అప్పాయింటు కాలేదు కాలేజీకి తయారవుతుండగా గాలి వానలా వచ్చింది శైలూ

ఏమిటీ ప్రొద్దున్నే దేవిగారి దర్శనం! అంటూ దగ్గరకు లాగాను

బావా! ఈ రోజు అనుకోకుండ, పిక్నిక్ ప్రోగ్రాం వేసారు ఆర్ట్సు గ్రూపు అమ్మాయిలు నన్ను రమ్మని గొడవ చేస్తున్నారు అందుకని! ఆయాసం తీర్చు-కుంటూ ఆగింది

అయితే వెళ్ళు నా అనుమతి దేనికి? సలహా పారేశాను

ఆగు నన్ను చెప్పనివ్వు మరి మద్యాహ్నం నీ ప్రాక్టికల్స్ అవర్స్ ఉన్నాయిగా! అవి మిస్సయితే ఎగ్జామ్స్‌లో కష్టం కాదూ! అంది సందేహంగా


కష్టమే, పోనీ పిక్నిక్ కాన్సిలుచేయి అన్నాను

ఎలా బావా వాళ్లకి ఎన్నాళ్లనుంచో అను-కుంటున్న అవకాశం యిపుడు వచ్చింది కాన్సిలు చేసుకోమంటే అంత మంది నిరుత్సాహ పడరూ, అది ఏం బావుంటుంది బావా? అంది గోముగా

అదీ, నిజమే అయితే నువ్వు పిక్నిక్కు కు వెళ్లటం మానెయ్ అన్నాను

అబ్బ గొప్ప సలహా చెప్పాడండీ! ఏదైనా అయిడియా చెప్పు బావా? అడిగింది గోముగా ప్రాక్టికల్స్ మిస్ కాకూడదు నీ పిక్నిక్ ప్రయాణం ఆగకూడదు ఎలా? ఊహు నాకేం తోచటం లేదు అన్నాను నిస్సహాయంగా

ఆ అయిడియా! ఓ మొద్దబ్బాయ్, ఈ రోజు నువ్వు సెలవు పెట్టేయ్ అంది శైలూ ఊ సెలవు పెట్టేసి మీతో కూడ పిక్నిక్కుకు రానా! అన్నాను వెక్కిరిస్తూ



చీ పో! నువ్వు సెలవు పెట్టేశావంటే ఈ గండం గడిచిపోతుంది మిగతా సైన్సు గ్రూపు లెక్చరర్సు సెలవులో వున్నారు కదా! శుక్రవారం కూడ ప్రాక్టికల్స్ అవర్స్ ఉన్నాయి అపుడు చెబుదువుగాని ఏం? ఎలావుంది మన అయిడియా? అంది విజయ-గర్వంగా ముఖం పెట్టి నీ ముఖంలా వుంది! ముగ్గురు లెక్చరర్సు సెలవులో వుండగా నాకు లీవు ఎలా యిస్తారు?

ప్రయత్నం చేయాలేగానీ, తప్పకుండా యిస్తారు ఒక్కపూటేకదా! తేలికగా అంది

ఊహు నేను పెట్టను కారణంతేనిదే ఎలా పెట్టను " అన్నాను బింకంగా, "ప్లీజ్ ఫణీ, ప్లీజ్, ఈ ఒక్కసారీ నామాట వినవూ గెడ్డం పట్టుకుని బ్రతిమలాడింది మెత్తబడ్డాను ఏం కారణం చూపించమంటావోనువ్వే చెప్పు అన్నాను

"ఏమని వ్రాస్తావో నువ్వే ఆలోచించుకో, నాకు టయిమయిపోయింది! ఏదో ఘాటైన కారణమే చూపించాలి లేకపోతే ప్రిన్సిపాల్, ఒక పట్టాన సెలవు యివ్వడు వస్తాను" అంటూ ఛెంగున వెళ్ళి-పోయింది


అంతా గుర్తుకు వచ్చింది కాబోలు నావైపు చూస్తూ

అవును లీవు పెట్టమన్నాను దానికీ దీనికీ ఏమిటి సంబంధం? అంది శైలూ

యింకా తెలియలేదా అయితే వివరంగా విను అంటూ ప్రారంభించాను

ఆరోజు లంచ్ అవర్ అంతా ఆలోచించాను ఒంట్లో బాగా లేదంటే నమ్మరు బాగానే కన్పిస్తు-న్నాను కదా, లెక్చరర్సు చాలా మంది 'లీవ్'లో వున్న కారణంగా ఏదో ఘాటైన కారణం చూపిచందే, ఒక్క పూటయినా సెలవు యివ్వడు మా ప్రిన్సిపాల్, ఆలోచించి – ఆలోచించి బుఱ్ఱ బద్దలు కొట్టు-కున్నాక పెళ్ళి చూపులుకు వెడుతున్నట్టుగా లీవ్ లెటరు వ్రాసాను అంతకన్న ఆలోచన తట్టలేదు యిప్పుడదే ప్రాణాంతకం అయింది

లీవ్ లెటరు విప్పకుండానే "ఫణీ, ఏమైనా అనా-రోగ్యమా, అన్నారు ప్రిన్సిపాల్ ఎక్కువగా సెలవులు



నవ్వుల ముగ్గు

పుష్పాల కృష్ణకుమారి

# ప్రణయకలహం

తీసుకోని నేనంటే ఆయనకు యిష్టం

"లేదండీ! మధ్యాహ్నం కొంచెం పెళ్ళి చూపులకు వెళ్ళాలి అన్నాను తడబడుతూ అలాగే, గుడ్ లక్, వెళ్ళిరా, నీలా నిజాయితీగా నిజం చెప్పేవారిని లైక్ చేస్తాను అన్నారు ఎన్నడూ అబద్ధ మాడటం ఎరుగని వాడిని నీ మూలంగా అబద్ధమాడవలసి వచ్చింది అందుకే సిగ్గేసి తలవంచుకున్నాను అక్కడే వున్న తెలుగు లెక్చరరు శర్మగారు

అమ్మాయిది ఈ ఊరేనటోయ్ ఫణీ, అన్నారు

అవునండీ, అంటూ తడబడుతూ యివతల పడి గుండెల నిండా గాలి పీల్చుకున్నాను

చూశావా, ఒక అబద్ధం మూలంగా ఎంత రాద్ధాంతం జరిగిపోయిందో!"

నేనలా తడబడటం, తలవంచుకోవడం, అన్నీ చూసిన శర్మగారు కాలేజీలో బాంబు పేల్చి వుంటారు. దాని పరిణామమే నువ్వు తయారు చేసిన ఈ రణరంగం, అన్నాను వూపిరి పీల్చుకుంటూ

సారీ, బావా వెరీ వెరీ, సారీ, యిదంతా తెలియక నిన్ను అపార్థం చేసుకున్నాను

నన్ను క్షమించవూ! ప్లీజ్!" అంటూ నా చేతులు పట్టుకుని వూపేసింది

ఈ ఘట్టమంతా విన్న మమ్మీ డాడీలు ముసి-ముసిగా నవ్వుకుంటూ మమ్మల్ని "డిస్టర్బ్ చేయడం దేనికని సన్నగా జారుకున్నారు

యిపుడు తెలిసిందా? ఎలాంటి అబాండం వేసావో! యింకెపుడూ పిచ్చి పిచ్చిగా వూహించకు అన్నాను బింకంగా

పెద్ద బడాయి! అసలు విషయం ఇది అని, నిన్న బీచ్‌లో చెప్పేయ వచ్చుకదా! యిపుడు చూడు! ఆంటీ, వాళ్ళ ముందు నన్ను ఫూల్ ని చేసావు! అంది మూతి ముడిచి

అసలు నువ్వు నన్ను చెప్పనిస్తేగా! ఆడ బుద్ధి చూపించుకొన్నావు! అన్నాను

ఊ గొప్పేలే రాత్రంతా ఎంతలా ఏడ్చానో తెలుసా! అందుకే పది గంటలకు వస్తానన్న దాన్ని ఆరు గంటలకే వచ్చేసాను అంది తేలికగా వూపిరి పీల్చుకుంటూ

చూడు శైలూ నువ్వు యింకా చిన్న పిల్లవుకాదు కొద్దినెలల్లో మనం భార్యా భర్తలం కాబో-తున్నాము యిష్టంలేని వారు యిలాంటి వెన్నో కల్పిస్తుంటారు రేపు మన పెళ్ళయ్యాక యిలాంటివి నమ్మి నన్ను యిరకాటంలో పెట్టవు కదా!" అన్నాను కావాలనే బింకం చూపించాను లేదు బావా! నీపై నాకు ఎనలేని నమ్మకం ఉంది ఏదో బలహీనమైన క్షణంలో చెప్పుడు మాటలు నమ్మి నీ మనస్సు పాడుచేసి, నా మనస్సూ పాడుచేసుకున్నాను ప్రేమ ఉన్నచోట – ద్వేషమూ వుంటుందంటారు అయినా భవిష్యత్తులో రాబోయే సమస్యలకు యిది నాకు చక్కటి గుణపాటం బావా! యిహ మధ్య ఎలాంటి మనస్పర్ధలకూ తావివ్వనని

నీకు మాట యిస్తున్నాను! ప్లీజ్ నవ్వు బావా! నవ్వవూ! అంటూ కితకితలు పెట్టింది యిహ నా బింకం సడలిపోయింది

మా యిద్దరి నవ్వులతో మా యిల్లు మార్మోగి పోయింది. చేయీ – చేయీ పట్టుకుని, నవ్వుతూ, కాలేజికి బయలుదేరిన మమ్మల్ని చూసి మమ్మీ – డాడీ మురిసిపోయారు

